ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.10.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశప్రజలంతా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు.
2. దేశంలో అన్ని రంగాల్లో పెట్టుబడి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. హర్యానా శాసనసభ ఎన్నికల్లో పోలింగు కొద్ది సేపటి క్రితం ప్రారంభం అయింది.
4. రైల్వేలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించబోమని ఆ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

-----------

EVE PREZ-GLOBAL SUMMIT

గిరిజన సమాజంలోని ప్రజలు తమ పిల్లలను బాగా చదివించాలని, రెక్కలు విప్పి ముందుకు వెళ్లేందుకు వారికి అవకాశాలు కల్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. గిరిజన సమాజానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్రపతి అన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలోని మాన్‌గర్ ధామ్‌లో నిన్న జరిగిన ఆది గౌరవ్ సమ్మాన్ సమరోహ్‌లో ద్రౌపది ముర్ము ప్రసంగించారు. 'ఆది గౌరవ్ సమ్మాన్' అందుకున్న వారందరికీ ఆమె అభినందనలు తెలిపారు. అవార్డు గ్రహీతల సంఖ్య ఎక్కువగా ఉండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇది గిరిజన సమాజానికి, రాజస్థాన్ రాష్ట్రానికి, యావత్ దేశానికి గర్వకారణమని, స్త్రీల ప్రగతి ఏ సమాజంలోనైనా అభివృద్ధికి అద్దం పడుతుందని అన్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం గిరిజన ప్రజల బహుముఖ సామర్థ్యాలకు, అనేక రంగాల్లో వారి అమూల్యమైన కృషికి నిదర్శనమని

ముర్ము అన్నారు. రాజస్థాన్‌లోని గిరిజన యువత క్రీడా పోటీల్లో తమ సమాజానికే కాకుండా రాజస్థాన్‌కు, భారతదేశానికి కూడా కీర్తిని తెస్తున్నారని రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని క్రీడాకారులందరినీ ఆమె అభినందించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆదర్శ విద్యాలయం, హాస్టళ్లు, క్రీడా సౌకర్యాల వంటి విద్యా కార్యక్రమాల వల్ల గిరిజన విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో 'స్పిరిచ్యువాలిటీ ఫర్ క్లీన్ అండ్ హెల్తీ సొసైటీ' అనే అంశంపై జరిగిన గ్లోబల్ సదస్సులో ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

ప్రజలు గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ కాలుష్యం గురించిన వాస్తవాలను ఎదుర్కోవాలని నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. రసాయనిక ఎరువులకు బదులు సహజసిద్ధమైన ఎరువులను వినియోగిస్తూ ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

- **ఎస్ ఎస్ డి**

## PM KAUTILYA ECONOMIC CONCLAVE

దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్వరలో ఐదు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని, 'మేడ్ ఇన్ ఇండియా' చిప్లను ప్రపంచానికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. న్యూఢిల్లీలో కౌటిల్య (ఎకనామిక్ కాన్క్లేవ్) ఆర్థిక సదస్సు లో ప్రసంగించిన ప్రధానమంత్రి, భారతదేశం మొబైల్ ఫోన్ల దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఉత్పత్తిదారుగా మారిందని అన్నారు. భారతదేశంలో అన్ని రంగాలలో పెట్టుబడి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని మోదీ గుర్తు చేశారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో భారతదేశ సామర్థ్యం గురించి చర్చ జరుగుతోందని, ప్రపంచం భారతదేశాన్ని ఎలా విశ్వసిస్తుందో ఇది తెలియజేస్తోందని ఆయన అన్నారు. ఫిన్టెక్ స్వీకరణ రేటులో భారతదేశం అగ్ర దేశంగా నిలుస్తుందని ఆయన సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో

సగం భారతదేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ల తయారీలో దేశం అతిపెద్దదని, మొబైల్ ఫోన్ల తయారీలో రెండవ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. సంస్కరణలు, మెరుగైన పనితీరు, పరివర్తన ప్రభుత్వానికి మార్గదర్శక మంత్రమని మోదీ నొక్కి చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసమే ప్రభుత్వ బలమని, భారతదేశ అభివృద్ధికి మరిన్ని నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశ వృద్ధిపై ప్రపంచ నాయకులు, ఆర్థిక నిపుణులు ఆశాజనకంగా ఉన్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారత్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఇన్వెస్టర్లు భావిస్తున్నారని ఆయన అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్లో జరిగిన సంస్కరణల ఫలితమే ఇది అని మోదీ అభిప్రాయపడ్డారు.

- **ఎస్ ఎస్ డి**

## Haryana Assembly elections

హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో ఈరోజు 90 నియోజకవర్గాలలో పోలింగ్ జరగనుంది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. 2 కోట్ల 3 లక్షల మంది ఓటర్లు ఒక వెయ్యి 31 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల 632 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ తో పాటు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో, ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పోలీసులు రాష్ట్రంలో నిఘా ఉంచుతారని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శత్రుజీత్ కపూర్ చెప్పారు.

## REV. MAHA-ASHWINI VAISHNAV

రైల్వేను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించబోమని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు రైల్వే ఒక ప్రయాణ సాధనమని, అందుకే

పరిశోధన, భద్రత, మానవ వనరులపై దృష్టి సారిస్తూ రైల్వేలో కేంద్ర ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెట్టిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రైల్వేను ప్రైవేటీకరించే అవకాశం ఉందని కొన్ని రాజకీయ పార్టీలు పుకార్లు ప్రచారం చేస్తున్నాయని, అయితే అలాంటి ప్రైవేటీకరణ జరగదని ఆయన గట్టిగా చెప్పారు. నిన్న మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన రైల్వే భద్రతా దళం RPF 40వ వ్యవస్థాపక దినోత్సవంలో వైష్ణవ్ మాట్లాడారు. RPF రైజింగ్ డే పరేడ్ సభలో ప్రసంగించిన మంత్రి మహిళా సిబ్బందికి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఫోర్స్ లోని జోనల్ ట్రెనింగ్ కేంద్రాల ఆధునీకరణ కోసం 35 కోట్ల రూపాయల గ్రాంట్‌ను ప్రకటించారు. ప్రత్యేక శిక్షణా వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో తమిళనాడులోని RPF డాగ్ స్క్వాడ్ కోసం జోనల్ శిక్షణా కేంద్రం కోసం ₹5.5 కోట్ల రూపాయల అదనపు గ్రాంట్ మంజూరు చేశారు. భద్రతా చర్యలను పెంపొందించడంలో ఆర్‌పిఎఫ్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోందని మంత్రి ప్రశంసించారు.

- ఎన్ ఎస్ డి

MEA SAARC WEST ASIA

ప్రాంతీయ సహకారం, ప్రాంతీయ అనుసంధానానికి భారతదేశం ఎంతో ప్రాముఖ్యతనిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈరోజు పేర్కొంది. న్యూఢిల్లీలో మీడియాను ఉద్దేశించి విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, బిమ్స్ టెక్‌కు భారత్ ప్రోత్సాహం ఇచ్చిందని అన్నారు. సార్క్ పై జైస్వాల్ మాట్లాడుతూ, న్యూఢిల్లీ ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటుందని, అయితే సార్క్ సహకారం ముందుకు సాగకపోవడానికి కారణం అందరికీ తెలుసునని అన్నారు. సార్క్ ను నిలిపివేసే పనులకు ఒక దేశానికి నిర్దిష్ట మార్గం ఉందని ఆ ప్రతినిధి పాకిస్తాన్‌ను ప్రస్తావించారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై జైస్వాల్ మాట్లాడుతూ, ఈ వివాదం మరింత విస్తృతం కాకూడదని అన్నారు. ప్రస్తుతానికి, ఇజ్రాయెల్, ఇరాన్, ఇతర దేశాల నుండి విమానాలు నడుస్తున్నాయని, ప్రజలు బయలుదేరాలనుకుంటే వారికి అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సమయంలో, భారతదేశం ఎటువంటి తరలింపు ప్రక్రియ జరగడం లేదని ఆయన అన్నారు. దాదాపు మూడు వేల మంది భారతీయులు

లెబనాన్‌లో ఉన్నారని, పది వేల మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నారని అధికార ప్రతినిధి తెలియజేశారు. ఇజ్రాయెల్‌లో దాదాపు 30 వేల మంది భారతీయులు ఉన్నారని, ఎక్కువగా వైద్య సహాయకులు, కార్మికులు అని ఆయన అన్నారు.

**- ఎస్ ఎస్ డి**

REV NAGPUR KIREN RIJIJU PC

ముస్లిం సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఉద్ఘాటించారు. నిన్న నాగపూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రిజిజు ప్రసంగిస్తూ - రానున్న శీతాకాల సమావేశాల్లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురానున్నట్లు తెలిపారు. సంపన్న ముస్లిం వర్గాలు వక్ఫ్ లోని కీలక ఆస్తులను స్వాధీనం చేసుకుని, ముస్లిం సమాజంలోని అట్టడుగు వర్గాలకు ప్రయోజనాలను దూరం చేశారని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను పరిరక్షించేందుకు ఈ చట్టం మార్గం సుగం చేసి, అణగారిన వర్గాలకు న్యాయం చేస్తుందని మంత్రి అన్నారు. నిన్న నాగ్ పూర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షాభూమి - సెంట్రల్ మెమోరియల్ని కిరణ్ రిజిజు సందర్శించి, స్మారకానికి నివాళులర్పించారు. నాగ్ పూర్ దీక్షాభూమి, ముంబై చైత్యభూమి సహా మహారాష్ట్రలో బౌద్ధ మత స్థలాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మణిపూర్ హింసాకాండకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, మణిపూర్లో జరుగుతున్న హింస జాతి, వర్గాల మధ్య జరుగుతున్నదని, ఇది కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకత కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ హింసాకాండను అరికట్టేందుకు సైనిక చర్య అంతిమ పరిష్కారం కాదని, కేంద్ర ప్రభుత్వం పరిష్కారం కనుగొంటుందని మంత్రి వివరించారు.

EVE INDIAN AIR FORCE

భారతీయ వైమానిక దళం 92వ వ్యవస్థాపక ఉత్సవాలు ఈ నెల 6, 8వ తేదీల్లో చెన్నైలో జరగనున్నాయి. ఈ గ్రూప్ కెప్టెన్ సుపన్‌దీప్ సింగ్, న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ

రైజింగ్ డే ఉత్సవాల్లో భాగంగా మెరీనా బీచ్‌లో ఒక గంట 53 నిమిషాల పాటు అద్భుతమైన ఎయిర్ షో జరుగుతుందని చెప్పారు. భారత వైమానిక దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 8న నిర్వహిస్తారు. ఈ ఏడాది ఉత్సవాల్లో ముఖ్య కార్యక్రమం అక్టోబర్ ౮వ తేదీన తాంబరంలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ప్రత్యేకమైన ఫ్లైపాస్ట్, కవాతుతో ఘనంగా జరుపుతారు. ఈసారి సందర్శకుల సంఖ్య పరంగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ రికార్డును బద్దలు కొట్టాలని ఎయిర్ ఫోర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

- ఎస్ ఎస్ డి

క్రికెట్

మహిళల టీ20 క్రికెట్ ప్రపంచకప్లో భారత్ 58 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. గత రాత్రి దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్ లో 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 19 ఓవర్లలో 102 పరుగులకే ఆలౌటైంది. న్యూజిలాండ్తరఫున రోజ్మేరీ మైర్నాలుగు వికెట్లు పడగొట్టింది. ముందుగా బ్యాటింగ్కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది.

- **ఎస్ ఎస్ డి**

**HARYANA-ASSEMBLY POLLS VOTING**

In Haryana, voting for the single-phase Assembly Elections will be held today on 90 constituencies. The polling will begin at 7 in the morning and conclude at 6 in the evening. Over two crore three lakh voters will decide the fate of 1,031 candidates. A total of 20,632 polling stations have been set up across the State. Chief Electoral Officer of the state, Pankaj Agarwal said, adequate security arrangements have been made at all polling stations along with webcasting facility to ensure free, fair, and smooth voting. He said, if the name of a voter is in the voter list but he does not have a voter ID card, then as per the directions of the Election Commission, he can cast his vote by showing any of the 12 alternative identity cards. These include Aadhar card, MNREGA job card, driving license, PAN card and Indian passport. <><><>

**MORN. CRICKET- WOMEN'S T20 WC (WITH V/C)**

In the Women's T20 Cricket World Cup, India lost to New Zealand by 58 runs in Dubai last night. Chasing a target of 161 runs, the Women in Blue were bundled out for just 102 runs in 19 overs. For New Zealand, Rosemary Mair took four wickets. Earlier, opting to bat first, New Zealand posted 160 for 4 in their allotted 20 overs. Sophie Devine top-scored with an unbeaten 57 off 36 balls. Renuka Singh took two wickets for India. We have a report:

**(V/C MANIK)**

"***The Indian women's cricket team faced a tough start to their T20 World Cup campaign with a loss to New Zealand, which also ended New Zealand's 10-match losing streak in T20Is. India, placed in the group of death, faces tough competition ahead, including a match against defending champions Australia on October 13. However, the road to the semi-finals remains wide open. The Harmanpreet-led side will have a chance to redeem themselves, starting with their clash against arch-rivals Pakistan tomorrow, followed by Sri Lanka on October 9. To strengthen their play-off chances, India must win all three remaining matches and significantly improve their Net Run Rate by securing comprehensive victories. MANIK SHARMA, AKASHVANI NEWS, DELHI.***"

Today, Australia will face Sri Lanka in a Group A match, starting at 3:30 PM IST. In the second match, England will take on Bangladesh in a Group B fixture at 7:30 this evening. Both matches will be held in Sharjah.

**REV NAGPUR KIREN RIJIJU PC**

Union Minister for Minority Affairs Kiren **Rijiju** today said that, the central government is committed to protect the rights of marginalised sections within the Muslim community by bringing the Waqf amendment Bill by considering all the suggestions given by Joint Parliamentary Committee JPC in the upcoming winter session of the parliament .He was addressing a Press Conference in Nagpur today .

While explaining the motive behind the act, the Minister said , hand full of well-off

Muslims have captured the key properties in waqf and have kept other marginalised sections of the Muslim community deprived from the benefits of these properties. The Minister said the government will give justice to such communities by enacting this act which will pave the way for protecting the lands under government control. While responding to a question related to Manipur violence, the Minister clarified that the ongoing violence in the Manipur is between the ethnic communities and it is not against the central government. The Minister explained that the central government will find a solution but the military action is not the ultimate solution to stop this violence.
Earlier in the day, Kiren **Rijiju** visited the Deekshabhoomi- central memorial of Dr. Babasaheb Ambedkar in Nagpur and paid his tribute to the memorial. He also highlighted that the central government is committed for the development of Buddhist religious sites in Maharashtra including Deekshabhoomi in Nagpur and Chaitybhoomi in Mumbai.

**MEA - JAISHANKAR SCO**

External Affairs Minister Dr S Jaishankar will lead the Indian delegation to Islamabad for the SCO Summit to be held in 15th and 16th October. Ministry spokesperson Randhir Jaiswal confirmed this at a media briefing in Delhi this afternoon. On Zakir Naik's visit to Pakistan, Mr Jaiswal said India is not surprised that a fugitive from Indian justice has received a high level welcome in Pakistan. He termed it as disappointing and condemnable.

**REV. INDIAN AIR FORCE**

Indian Air Force will celebrate its 92nd Raising Day on 6th and 8th of October this month in Chennai. Addressing the media in New Delhi today, Group Captain Supandeep Singh said a splendid air show will be held at Marina Beach for One hour 53 minutes. The main function to commemorate the raising day will be organised on 8th of October, featuring a brief flypast and parade at Air Force Station in Tambaram. He also mentioned that this time the air force is aiming to break the record of Limca Book of records in terms of visitor numbers. He added that 10-12 lakh visitors are expected to witness this air show.

Meanwhile, Chief of the Air Staff Air Marshal Amar Preet Singh said the Air Force is focusing on indigenisation to well maintain its equipment  and supply chain. He added that Air Force targets to have entire inventory to be developed and produced in India by 2047 to have system in place for their maintenance.

**PM KAUTILYA ECONOMIC CONCLAVE**

Prime Minister Nanrendra Modi today stated that five semiconductor plants of India will soon be installed in different parts of the globe and the 'Made in India' chips will be accessible to the world. Addressing the Kautilya Economic Conclave in New Delhi, the Prime Minister said India has moved from being an importer of mobile phones to being a producer. He stressed that there are ample investment opportunities in India in every sector. Mr Modi highlighted that India is the world's fastest growing and the fifth largest economy. He said that the Indian Era is being discussed amidst a global emergency and this shows how the world trusts India. He pointed out that India stands as the top nation in terms of fintech adoption rate. He noted that half of the global real time transaction happens in India and the country is the largest manufacturer of two-wheelers and tractors, and the second largest manufacturer of mobile phones.

Mr Modi underlined that reform, perform and transform' is the guiding mantra for the government. He asserted that the confidence of 140 crore Indians is government's strength and expressed  commitment to bring more structural reforms for the betterment of India.

The Prime Minister stated that global leaders and financial experts are optimistic about India's growth. He further stated that the investors believe that it is the right time to invest in India. Mr Modi opined that this is the result of the reforms that have happened in India in the past decade.

**EVE RAJNATH SIDM**

Defence Minister Rajnath Singh today said that Government is committed to make defence industry export-oriented with India as a global manufacturing hub. Addressing the 7$^{th}$ Annual General Meeting of Society of Indian Defence Manufacturers (SIDM) in

New Delhi, Defence Minister said that the domestic defence production has crossed the record figure of 1 Lakh 27 thousand crore Rupees in the year 2023-24.

The Minister called for increased investment in cutting-edge tech, such as Artificial Intelligence, cyber defence and autonomous systems to be future ready. He also highlighted the steps taken to attain Aatmanirbharta in the sector, including creation of defence industrial corridors in Uttar Pradesh and Tamil Nadu, and issuance of positive indigenisation lists. Besides, the Minister also cited corporatisation of Ordnance Factory Board, handholding of private industries by DRDO, and unveiling of Defence Acquisition Procedure 2020 as initiatives taken by his Ministry.

Mr. Singh also urged the SIDM to prepare a roadmap for collaboration on a firm-to-firm basis. He asked them to work closely with the government to address ground-level issues and help these enterprises to play a larger role in defence manufacturing.